క్లుప్తంగా

పోలీస్ కళాజాతా



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పీఎస్ పరిధిలో గల కొత్తపల్లిలో జాగృతి పోలీస్ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, డయల్100 , బాల్యవివాహాల నిర్మూళన, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూళనపై అవగాహన కల్పించారు. గుట్కా, గంజాయితో జరిగే అనర్థాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లకు తావివ్వద్దని, ఎన్నికలు సజావుగా నిర్వహించేంకు ప్రతిఒక్కరూ సహకరించాలని, ఓటుహక్కు కలిగివున్న ప్రతిఒక్కరూ ప్రలోభాలకు గురి కాకుండా స్వచ్ఛందంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్సై సాయిబాబు సూచించారు. కళాబృదం ఇన్‌చార్జ్ విలియమ్, నాగమణి, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, చిరంజీవి విక్రమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో సమావేశం

పరకాల: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులపై ఎన్నికల పరిశీలకుడు శుక్రవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. వివిధ పార్టీల అభ్యర్థులు లేదా ఏజెంట్లు హాజరు కావాలని కోరారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఎల్కతుర్తి: మండలంలోని బావుపేటలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆపార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాట్ల రాముడు, మర్రి సురేందర్, ఎడ్ల రవీందర్, మ్యాకల సుగుణ, బాషిక పోచమ్మ, పద్మ పాల్గొన్నారు.

బీజేపీలోకి పలువురు..

ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు గొని సారంగం, ఆరెల్లి మోహన్‌రాజు, గుర్రం ప్రభాకర్, మహిళా మండలి నాయకులు వేములపల్లి శ్రీలత, నాగన బోయిన రాజక్క, గుండెబోయిన రాధిక, అక్కంపేట గ్రామానికి చెందిన బొల్లెబోయిన రాజయ్య గురువారం బీజేపీలో చేరారు. వారికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య, వంగాల సమ్మిరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న రేవంత్, ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్: సభాస్థలి వద్ద విలేకరులతో మాట్లాడుతున్న కడియం



జఫర్‌గఢ్: షాపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

- నక్సలైట్లను ఎన్‌కౌంటర్లు చేయించింది గత కాంగ్రెస్ ప్రభుత్వం
- స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: ఇటీవల జరిగిన కాంగ్రెస్ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర సభ్యత లేకుండా మతిభ్రమించినట్లు తనపై వ్యాఖ్యలు చేశారని బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఈనెల 20న మండలంలోని ఛాగల్లు శివారులో శివారెడ్డిపల్లి వద్ద నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు సంబంధించిన ఏర్పాట్లను బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి, అక్రమాలు చేయలేదని, తనపై చిన్న పిటీ కేసు కూడా లేదన్నారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి జైలుకు వెళ్లిన రేవంత్‌రెడ్డికి నన్ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఇందిరపై అనేక చీటింగ్ కేసులున్నాయన్నారు.

ఎన్‌కౌంటర్లు చేయించి నక్సలైట్లను పొట్టన పెట్టుకున్నది కాంగ్రెస్

నేను ఎన్‌కౌంటర్లు చేయించానని అవగాహన లేకుండా ఇందిర నాపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని, వాస్తవానికి చర్చల పేరుతో నక్సలైట్లను పిలిచి ఎన్‌కౌంటర్లు చేయించింది గత కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఆ సమయంలోనే చర్చలకు పిలిచి వారి స్థావరాలను తెలుసుకుని ఎన్‌కౌంటర్లు చేయించారన్నారు.

లక్ష మందితో సీఎం సభ

సీఎం కేసీఆర్ సభకు గ్రామగ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, లక్ష మందితో సభను నిర్వహిస్తామన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లు, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సీహెచ్.నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, ఎంపీపీ కందుల రేఖ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడకుంటానని, పార్టీలోకి ఎప్పుడు వచ్చారనేది కాదని, నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసేవారికి ఎప్పటికైనా సముచితస్థానం కల్పిస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త, నాయకుడు పనిచేయాలని అన్నారు. ముందుగా మాదాసు వెంకటేష్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి కడియం శ్రీహరి సమక్షంలో దాదాపు 500 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు.



శ్రీహరికి గజమాలతో స్వాగతం పలుకుతున్న సర్పంచ్ రాజ్‌కుమార్

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

జఫర్‌గఢ్: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని షాపల్లి, అవుసులతండాల్లో శ్రీహరి గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. షాపల్లిలో సర్పంచ్ మండల ఆండాలు యాదగిరిగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కడియం మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆలోచనలు దేశ వ్యాప్తంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తుందన్నారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు బేబి శ్రీనివాస్ పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ : కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతున్న షాపల్లి గ్రామస్తులు

శ్రీహరికి మద్దతు తెలిపిన షాపల్లి గ్రామస్తులు, ముదిరాజ్ కులస్తులు

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికే తమ పూర్తి మద్దతు అంటూ షాపల్లి గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇదే విషయాన్ని ఎన్నికల ప్రచారానికి వచ్చిన శ్రీహరికి గ్రామస్తులు తెలియజేశారు. అలాగే మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు మద్దతు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

చిల్పూరు: రాజకీయ జన్మనిచ్చిన నియోజకవర్గం అభివృద్ధే తన ధ్యేయమని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చిల్పూరు, చిన్న పెండ్యాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మీరు ఊహించని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కాగా చిల్పూరులో సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కడియంకు గజమాలతో ఘన స్వాగతం పలికారు.

కడియం లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యం

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి కడియం కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఓట్లను అభ్యర్థించారు.

ఆయిల్‌పామ్ సాగులో జాగ్రత్తలు పాటించాలి



ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

శాయంపేట : ఆయిల్‌పామ్ సాగులో జాగ్రత్తలు పాటించాలని మలేషియాకు చెందిన మిస్టర్ నికోలస్, ఫ్రాన్స్‌కు చెందిన డాక్టర్ లారెన్స్, ఇండోనేషియకు చెందిన మిస్టర్ విజయస్ అన్నారు. మండలంలోని మాందారిపేటలో ఆయిల్‌ఫాం తోటను గురువారం వారు పరిశీలించారు. తోటలో కొమ్ము పురుగు, తెగుళ్ల సంభవం గురించి అధ్యయనం చేశారు. కొమ్ముపురుగు వలన కలిగే నష్టాలు, తెగుళ్ల నివారణపై అధ్యయనం చేసేందుకు పంటను పరిశీలించి పలు అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆయిల్‌పాం తోటల్లో మొక్కలకు హానీ కలిగించే రైనోసరస్ బీటిల్స్ (కొమ్ముపురుగు)ను రైతులు గమనించి నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొమ్ము పురుగు నివారణ, సంతానోత్పత్తి ప్రదేశాలు, వాటి మూలాల నియంత్రణకు మోటారోహైజమ్‌ను వినియోగించాలని అన్నారు. 30 నెలల వరకు పంటలో వచ్చే గెలలను ఎప్పటికప్పుడు తొలగించాలని లేనిపక్షంలో పంట దిగుబడి తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. వారి వెంట భారతదేశ సాంకేతిక సలహాదారు రంగనాయకులు, రామ్‌చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్‌నారాయణ్, నర్సరీ అసిస్టెంట్ మేనేజర్ చాణక్య, రామ్‌చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ తదితరుల ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ధర్మసాగర్: ఈనెల 9వ తేదీన డోర్నకల్‌లో జరిగిన అండర్ 14 ఫుట్‌బాల్ పోటీల్లో పెద్దపెండ్యాల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఎదునూరు సన్నీ, ఎండీ అయాన్‌పాషా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికై నట్లు హెచ్‌ఎం బత్తిని రాజేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి 19 వరకు గద్వాల పట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇరువురు విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, పీఈటీ సుధాకర్, సర్పంచ్ అన్నమ్మ, ఎంపీటీసీ నాగయ్య, మాజీ సర్పంచ్ స్రవంతినాగరాజు, ఎస్‌ఎంసీ చైర్మన్ కిషోర్, ఉపసర్పంచ్ శివాకర్‌రెడ్డి, అమర్నాథ్, రాజ్‌కుమార్, పీఎస్ హెచ్‌ఎం మల్లారెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు

ఎల్కతుర్తి: నేలనుబట్టి పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఏఓ రాజ్‌కుమార్ అన్నారు. రైతులు ఒకే రకం పంట సాగు చేయకుండా పంటను మర్చాలని అన్నారు. మండలంలోని దామెరలో గురువారం ఎస్‌ఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పీఆర్‌ఏ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఏడు ఒకే రకం పంట సాగు చేయడం వలన రైతులకు లాభాలు తక్కువగా వస్తాయన్నారు. భూమి గుణాన్ని బట్టి పంటలను మార్పిడి చేయాలని సూచించారు. అధిక దిగుబడులు పొందేందుకు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు కల్యాణి, తిరుపతి, పంచాయతీ కార్యదర్శి గణపతి, సర్పంచ్ చల్లా రవీందర్‌రెడ్డి, ప్రొఫెసర్ సుచిత్‌కుమార్, అధ్యపకులు శ్రీకర్‌రెడ్డి, సాయి దివ్య, అమృత్ శర్వాణి, సుష్మిత, మనీష, లయ, పూజిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎస్పీకి ఏబీఎస్‌ఎఫ్ మద్దతు

శాయంపేట : బీఎస్పీ అభ్యర్థి గజ్జి జితేందర్‌యాదవ్‌కు ఏబీఎస్‌ఎఫ్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్‌కల్యాణ్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జ్యోతిభాపూలె, అంబేడ్కర్ కలలు కన్న బహుజన రాజ్యం రావలంటే బీఎస్పీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తూర్పాటి రాజ్‌కుమార్, నాయకులు లక్ష్మణ్, అభివర్ధన్, చరణ్, వినయ్, అరుణ్, రాజేష్, రజిని, సునీల్, మనోజ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన పత్తి కొనుగోళ్లు

పరకాల: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించినట్లు మార్కెట్ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి సీసీఐ ద్వారా క్వింటాల్‌కు ధర రూ.7020 మద్దతు ధర పొందాలని సూచించారు. ఆధారకార్డు ప్రమాణికంగా కొనుగోల్లు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

నేడు ట్రాఫిక్ ఆంక్షలు

పరకాల: బీఆర్‌ఎస్ ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్న నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఆంక్షలు విధిస్తున్నట్లు ఏసీపీ కిశోర్‌కుమార్ తెలిపారు. మధ్యాహ్నం 1గంట నుంచి పరకాలలో వన్‌వే ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకూరు, గీసుకొండ, సంగెం మండలాల నుంచి వచ్చే వాహనాలను ఏసీపీ కార్యాలయం నుంచి మళ్లించి పాలిటెక్నిక్ కళాశాల, కొత్త మున్సిపాలిటీ, దామెర చెరువు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో నిలుపుదల చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నడికూడ, పరకాల మండలం నుంచి వచ్చే వాహనాలను నర్సక్కపల్లి క్రాస్ నుంచి వెల్లంపల్లి క్రాస్ మీదుగా రాజీపేట శివారులోని పార్కింగ్ స్థలం వద్దకు అలాగే ఆత్మకూరు, దామెర మండలాల నుంచి వచ్చే వాహనాలను రాజీపేట పార్కింగ్ స్థలం వద్ద నిలుపుదలకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి..

- నిండు మనస్సుతో ఆశీర్వదించండి
- కాంగ్రెస్ అభ్యర్థి ఒడితెల ప్రణవ్

జమ్మికుంట/కమలాపూర్: 'హుజూరాబాద్ ప్రాంత బిడ్డగా, సింగాపురం వొడితెల రాజేశ్వర్‌రావు మనువడిగా మా తాత ఆశయాలు, అభివృద్ధితోపాటు ప్రజలకు సేవ చేయాలని, మీ ముందుకు వచ్చాను, నిండు మనస్సుతో ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా గెలిపించాలి' అని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ కోరారు. గురువారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి, మండలంలోని మడిపల్లి,అంకుషాపూర్ గ్రామాల్లో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లిలో గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్‌ఎస్, బీజేపీ రెండు ఒక్కటే, మోసపూరిత హామీలు నమ్మొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది, ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను బీఆర్‌ఎస్ కాపీ కొట్టింది, ఇన్ని రోజులు రూ.400 గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఉన్నత చదువులు చదివిన యువత అనేక ఇబ్బందులు పడుతున్నారు, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. నియోజకవర్గంలో యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు మండలానికో స్టడీ సెంటర్, డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. హుజూరాబాద్‌లో రౌడీయిజం, అరాచకాలు, గన్ కల్చర్లు పెరిగిపోతుందని, వ్యాపారాలు స్వేచ్ఛగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. వ్యాపారులకు అండగా ఉంటామని, పరిశ్రమలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. హుజూరాబాద్‌లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, అరుకాల వీరేశలింగం, తుమ్మేటి సమ్మిరెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్, సుంకరి రమేష్, కసుబోజుల వెంకన్న, సారంగపాణి, సదానందం, సలీం, శ్రీనివాస్, సాయిని రవి, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఇమ్రాన్ పాల్గొన్నారు.



కొత్తపల్లిలో మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్

బీఆర్‌ఎస్, బీజేపీ దొందూదొందే

'బీజేపీ, బీఆర్‌ఎస్ దొందుదొందే, ఆ పార్టీలకు ఓటేస్తే డ్రెయినేజీలో వేసినట్టే, పార్టీ అభ్యర్థులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి వ్యక్తి ప్రయోజనాల కోసమే రాజకీయాలు చేస్తున్నారు'అని వొడితెల ప్రణవ్ అన్నారు. మండలంలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, నేరెళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కేసీఆర్ కుటుంబం ప్రజలను మోసం చేస్తోందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారం చేపట్టిన బీఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి, అవినీతి, అక్రమాలే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న హుజూరాబాద్‌లో గన్ కల్చర్ పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా ప్రణవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చరణ్‌పటేల్, నాయకులు తౌటం రవీందర్, బాలసాని రమేశ్‌గౌడ్, ఐలయ్యగౌడ్, కొండ రమేశ్, హనుమాన్‌ప్రసాద్, మనీష్, కుమారస్వామి, ఓదెలు, అనిల్, రాములు పాల్గొన్నారు.



మహిళల ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రణవ్

ఇళ్ల పట్టాలు పంపిణీ చేశాం..



భూపాలపల్లి అర్బన్ : ఓటు అభ్యర్థిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి



రేగొండ: ప్రచారంలో చిన్నారితో గండ్ర జ్యోతి

- బీఆర్‌ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి అర్బన్: సింగరేణి కార్మికులు ఏళ్ల తరబడి ఎదురు చుస్తున్న సుభాష్‌కాలనీ, కృష్ణకాలనీ ప్లాట్లకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పట్టణంలోని కృష్ణకాలనీ 5, 6వ వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించి కాలనీవాసుల ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కృష్ణకాలనీ, యాదవ్ కాలనీలోని ప్రజలకు 2018 ఎన్నికల ప్రచారంలో ఇళ్ల పట్టాల సమస్యను, నీళ్ల సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చానని, ఇచ్చిన హామీ ప్రకారం కేసీఆర్‌తో ప్రత్యేకంగా జీఓ విడుదల చేయించి ఇళ్ల పట్టాలను అందించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గోదావరి జలాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

సంక్షేమం చూసి ఓటేయండి

రేగొండ: భూపాలపల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కోరారు. గురువారం మండలంలోని భాగీర్థిపేట, దుంపిల్లపల్లి, పెద్దంపల్లి, రామన్నగూడెంతండా, జూబ్లీనగర్, నారాయణపురం గ్రామాల్లో ఆమె బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్యారంటీ లేని పార్టీలకు ఓటేస్తే అభివృద్ధిలో వెనకబడిపోయే ప్రమాదం ఉందన్నారు. జెడ్పీటీసీ విజయ, వైస్ ఎంపీపీ ఉమారాణి విద్యాసాగర్‌రెడ్డి సర్పంచ్‌లు భాస్కర్, ప్రియాంక, నరేష్, భిక్యానాయక్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపూర్, కోర్కిశాల గ్రామాల్లో గండ్ర వెంకటరమణారెడ్డి కోడలు గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మళ్లీ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదుపు రవి, ఆరెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

టేకుమట్ల: మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన రేవెల్లి రాజేందర్, దుగ్యాల సంపత్, తూర్పాటి ఐలయ్య, సమ్మయ్య, లింగ స్వామి, హరికృష్ణ, శ్రీకాంత్, రాజేందర్‌లతో పాటు పలువురు గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఎంపీటీసీ సారయ్య, ఎంపెడ్ ఎంపీటీసీ సంగి రవి, తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి



టేకుమట్ల: బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



భూపాలపల్లి రూరల్: ఓటు అభ్యర్థిస్తున్న కీర్తిరెడ్డి



రేగొండ: ప్రచారం చేస్తున్న కీర్తిరెడ్డి

- బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్, ఫుల్లూరు రామయ్యపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. మహిళలు కీర్తిరెడ్డికి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కీర్తిరెడ్డి మాట్లాడారు. బీఆర్‌ఎస్ తొమ్మిదిన్నరేళ్లలో ఎలాంటి అభివృద్ధీ చేయలేదన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. గెలిసిన వెంటనే భూపాలపల్లికి రైల్వేలైన్ తెప్పిస్తానని హామీఇచ్చారు. ఇంజనీరింగ్, తదితర కళాశాలల ఏర్పాటుతో పాటు, జిల్లాలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. స్థానికులకే జెన్‌కోలో, సింగరేణిలో ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీలో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కీర్తిరెడ్డికి మద్దతుగా ఆయా గ్రామాలతో పాటు మున్సిపాలిటీలో వార్డుల ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రేగొండ: ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తా అని బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని గోరికొత్తపల్లి, కొనరావుపేట గ్రామాలలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నెంపల్లి పాపయ్య, సర్పంచ్ లింగంపల్లి ప్రసాద్ రావు, పోలుసాని తిరుపతి రావు నాయకులు పెండల రాజు, అనిల్, రాంబాబు, తిరుపతి, చంద్రమౌళి, వేణు, నరేష్, విమలపాల్గొన్నారు.

శాయంపేట : బీఆర్‌ఎస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని బీజేపీ మైలారం బూత్ అధ్యక్షుడు భూతం తిరుపతి అన్నారు. కీర్తిరెడ్డిని గెలిపించాలని మైలారంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. నాయకులు కన్నబోయిన రమేష్, జక్కుల ఓదెలు, కుక్కల రవీందర్, సిరిపురం కొమురెల్లి, మస్కే రవి పాల్గొన్నారు.

కేవీలో సెల్ఫీ పాయింట్

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని కేంద్రీయ విద్యాలయ వరంగల్ పాఠశాల ఆవరణలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. కేవీ వరంగల్ పీఎం శ్రీ కేవీ వరంగల్‌గా రూపాంతరం చెందిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన జీ -20, ఫిట్ ఇండియా, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, స్వచ్ఛతా హీ సేవా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో సెల్ఫీ స్టేషన్‌ను కేవీ యాజమాన్యం ఏర్పాటు చేసింది. విద్యార్థులు ఉత్సాహంగా సెల్ఫీలు దిగారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం



వరంగల్ చౌరస్తా: గిర్మాజీపేటలోని నిరుపేద కుటుంబానికి చెందిన బొడ్ల అఖిల్‌కు ఉన్నత విదేశీ విద్యాపథకం కింద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. వరంగల్ ఆర్‌ఎన్‌టీ రోడ్డులోని భవన్‌లో మాజీ మేయర్, పట్టణ అధ్యక్షుడు గుండా ప్రకాశ్‌రావు అఖిల్‌కు రూ.15 వేల నగదును గురువారం అందజేరు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తోనుపునూరి వీరన్న, కల్పన, నాగరాజు, సదాశివుడు, కొండూరి శివప్రసాద్, గాదె వాసుదేవ్, రమేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.